# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

సంపుటి : 16 సంచిక : 032 శనివారం 08-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546


## చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి..

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ లోని శ్రీ శ్రీనివాస చేనేత సొసైటీ వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చేనేత కార్మికులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, చేనేత సొసైటీ కంపౌండ్ వాల్ కు రూ.10 లక్షలు, పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ పూర్తి స్థాయి నిర్మాణా పనులకు రూ.5 లక్షలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. స్థానిక చేనేత సొసైటీ బకాయిల మాఫీ కోసం చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి పూర్తిస్థాయిలో తనను వినియోగించుకోవాలని కోరారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, కమీషనర్ రమేష్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, డైరెక్టర్ సామల యమున హరికృష్ణ, చేనేత సొసైటీ అధ్యక్షురాలు గోలి పద్మ శ్రీనివాస్, కౌన్సిలర్ గాదాసు మంజుల రవి, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మేరుగు యాదగిరి, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండ మురళి, పోపా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, తుమ్మ రాములు, పల్లా సురేష్, కుమార్ కిషోర్, గోరె మియా, కామని వెంకట రమణ, ఎలిగేటి రమేష్, ఎల్లె రాజు, సామల రాకేష్, లతో పాటు పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



సాయి...ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చేనేత కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా చేనేత,జౌళి శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయం, కళాత్మక నైపు ణ్యానికి ప్రతీక అన్నారు. తెలంగాణలో చేనేత రంగానికి విశిష్టమైన చరిత్ర ఉందని, ముఖ్యంగా వరంగల్ ప్రాంతం దేశవ్యాప్తంగా చేనేత కళకు ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చిం దని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధా న్యంగా తీసుకుంటోందని, వారి జీవనోపాధి మెరుగు పడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న డిజైన్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అలాగే ముడి సరుకు,రుణ సౌకర్యాలు, బీమా, సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మి కులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మి కుల సమస్యలను రాష్ట్ర ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యంగా హనుమకొండ జిల్లాలోని చేనేత కార్మి కుల సమస్యలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషిచేస్తానని తెలిపారు.

వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని చేనేత కార్మికుల అభ్యున్నతికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత రంగానికి చేయూతనిచ్చే విధంగా డిపిఆర్ తయారుచేసి ఇవ్వాలని, డిపిఆర్ ను సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొ న్నారు. చేనేత రంగాన్ని పరి రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చేనేతను కాపాడు కుంటూ చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. చేనేత కార్మికు లందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలను ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించిన విధంగా చేనేత సంఘం ప్రతినిధులు చేనేత సంక్షేమానికి డిపిఆర్ తయా రుచేసి అందించాలని తెలియ జేశారు. అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానిం చడంతో పాటు చేనేత రంగంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించి చేనేత వస్త్రాలతో సన్మానించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల విక్రయ స్టాల్ ను సందర్శించి చేనేత చీరను ఎమ్మెల్యే కొనుగోలు చేశారు.

## అల్ఫోర్స్ "మాన్సూన్ మస్తీ"లో విద్యార్థుల ఆనందోత్సాహం..




(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

విద్యార్థులకు వినోదాత్మకం గా విద్యను బోధించినట్ల యితే, విషయాలను చాలా సులభంగా గుర్తుపెట్టుకోవ డమే కాకుండా పలు పోటీ పరీక్షలలో సైతం ఘనవిజ యాలను నమోదు చేస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని నా6 క్యాంపస్ లో సృజనా త్మకంగా ఏర్పాటు చేసిన ఆల్ ఫోర్స్ మాన్సూన్ మస్తీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ విద్యార్థులలో ఆనందం, ఉత్సాహం, సృజనాత్మకత, స్నేహభావం పెంపొందించే అద్భుత ఉత్సవం. వర్షపు చినుకుల మధ్య చిరునవ్వులు చిందిస్తూ, పాటలు, నృత్యాలు, ఆటలు, వినోద కార్యక్రమాలతో ప్రతి విద్యార్థి మరపురాని అనుభూతిని సొంతం చేసుకుంటాడని వారు చెప్పారు. పాఠ శాలను అందంగా అలంకరించి పండగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు అదేవిధంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేయడమే కాకుండా ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా కళాకారుల అవార్డు అందుకున్న సమత కురుమ

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అందజేసే ప్రతిష్టాత్సక "కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డు' ను శుక్రవారం రోజున హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో వరంగల్ నగర ఉరుసు కురుమవాడ ప్రాంతానికి చెందిన కంచ సమత కురుమ చేనేత కళాకారుల అవార్డును, నగదు బహుమతుని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు, అవార్డు గ్రహీత కంచ సమత కురుమ మాట్లాడుతూ మాలాంటి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు తెలిపారు, నాకు అవార్డు రావడానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## ప్రభుత్వ వైద్య సంస్థల్లో వైద్య సిబ్బంది కొరతపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

ప్రత్యక్ష సాక్షి.. న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి



వరంగల్ ప్రభుత్వ వైద్య కళా శాల, మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రితో పాటు కేంద్ర సహకారంతో నడిచే ప్రభుత్వ వైద్య సంస్థల్లో వైద్యులు, స్పెషలిస్టులు, నర్సింగ్ అధికారులు, పారామెడికల్ సిబ్బంది కొరతపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ఆయా సంస్థల్లో మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను వెల్లడించా లని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గత మూడు సంవత్సరాల్లో ఖాళీల భర్తీకి చేపట్టిన శాశ్వత, కాంట్రాక్టు నియామకాలు, ఇతర చర్యల వివరాలను వెల్లడించాలని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ లిఖితపూ ర్వక సమాధానం ఇచ్చారు. ఆరోగ్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద రాష్ట్ర ప్రభుత్వాలు పంపే ప్రతిపాద నల మేరకు సాంకే తిక, ఆర్థిక సహాయం అందిస్తు న్నామని తెలిపారు. వైద్యులు, నర్సింగ్,పారామెడికల్ సిబ్బంది మంజూరైన పోస్టులు, పనిచేస్తు న్న సిబ్బంది, ఖాళీల వివరాలు హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా నివేదికలో అందు బాటులో ఉన్నాయని పేర్కొన్నారు..

గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో వైద్యుల కొరత నివారణకు ప్రత్యేక అలవెన్సులు, ప్రోత్సా హకాలు, కాంట్రాక్టు నియామకాలు, 'యూ కోట్--వీ పే' వంటి విధానాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, ఆరోగ్యం రాష్ట్ర అంశమని చెప్పి కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడం సమంజసం కాదన్నారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు ప్రధాన వైద్య సేవలు అందిస్తున్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యులు, స్పెషలి స్టులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉంద ని చెప్పారు. దీనివల్ల రోగులు నాణ్యమైన వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొ న్నారు. ఎంజీఎం వంటి కీలక ప్రభుత్వ వైద్య సంస్థల్లో ఖాళీల భర్తీకి కేంద్రం ప్రత్యేక చొరవ చూపా లని, తెలంగాణకు అవసరమైన అదనపు సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో ముడిపడిన ఆరోగ్య రంగంలో బాధ్యతలను రాష్ట్రాలపైకి నెట్టివేయకుండా కేంద్రం తన వంతు బాధ్యతను నిర్వర్తించి, వైద్య సిబ్బంది ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలని కోరారు.

## సుదీర్ఘకాలం పార్టీని నమ్ముకున్న నాయకులకు.. 60 శాతం నామినేటెడ్ పదవులు..

### అధిష్ఠానం నిర్ణయంపై హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హర్షం..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఢిల్లీలో జరిగిన ఏఐసీసీ సమా వేశంలో తీసుకున్న నిర్ణయాల పట్ల హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పార్టీ కోసం అహర్ని శలు శ్రమించిన మాజీ మండల అధ్యక్షులకు,జిల్లా కార్యవర్గ సభ్యులకు,అనుబంధ సంఘాల నాయకులకు మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులకు రాబోయే నామినేటెడ్ పోస్టులలో,ముఖ్యంగా ప్యాక్స్ డైరెక్టర్లు, చైర్మన్లు మరియు మార్కెట్ కమిటీ పదవులలో 60 శాతం కోటా కేటాయించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడం చారిత్రాత్మక మని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రా మ్ రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘ కాలంగా ప్రతికూల పరిస్థితుల్లోనూ జెండా మోసి సేవలు అందిం చిన నిజమైన కార్యకర్త లకు, నాయకులకు ఈ నిర్ణయం ద్వారా పూర్తి న్యాయం జరుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అలాగే ఈ నియామ కాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని నిర్ణ యించడం పార్టీ సామాజిక సమతుల్యతకు నిదర్శనమ న్నారు. ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ మంత్రులు,స్థానిక మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, డీసీసీ అధ్యక్షులు మరియు నియోజకవర్గాల అభ్యర్థులం దరూ సీనియర్లతో సమన్వయం చేసుకుంటూ ఆశావహుల తుది నివేదికను రూపొందిం చేలా స్పష్టమైన విధివిధానాలు ఖరారు చేయడం అభినందనీ యమన్నారు. క్షేత్రస్థాయి శ్రేణుల త్యాగాలను గుర్తించి ఈ గొప్ప చొరవ చూపిన ఏఐసీసీ ప్రతి నిధి మీనాక్షీ నటరాజన్ కి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్య క్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయం రాష్ట్రం లోని కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపిందని,భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని,ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,డిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## అథ్లెటిక్స్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన నరేందర్ రెడ్డి

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. జావలిన్ త్రో డే సందర్భంగా జిల్లాలోని ఎన్టిపిసి లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన ఆదిత్య, పథకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యాడని చెప్పారు, జిల్లాస్థాయిలో హర్షవర్ధన్ పథకం సాధించారన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నేటి నుంచి హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆదిత్య పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.



# మంత్రి కొండ సురేఖను కలిసిన తెలంగాణ అర్చక ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మలు



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర మంత్రి కొండా సురేఖని శుక్రవారం వారి నివాసంలో కలిసి నిన్న 06/08/2026 నాడు గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర పంచాంగ సిద్ధాంతకర్తల సమావేశంలో నిర్ణయించిన నిర్ణయాలను వారికి వినతి పత్ర రూపంలో అందించడం జరిగినది. పూర్వ సిద్ధాంత ప్రకారంగా ద్రుక్ సిద్ధాంతాన్ని అనుసరించి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ సమ్మక్క సారలమ్మ జాతర పుష్కరాలు వినాయక చవితి ఉత్సవాలు దసరా నవరాత్రు లు దీపావళి నోములు ఏ రోజు జరుపుకోవాలనే నిర్ణయాన్ని తెలంగాణ సిద్ధాంతులు అందించిన పంచాంగాలను అనుసరించి తిథి వార నక్షత్రాలు గణాంకాలను అనుసరించి గ్రామ పురోహితులు, అర్చకులు, వివిధ కులాల పురోహితులు వారి భావనలను వారి పూర్వీకులు అందించిన నిర్ణయానుసారంగా రాష్ట్రములోని 16000 దేవాలయాలలో అమలు పరచాలని సిద్ధాంతపరంగా పూర్వీకులు ఇచ్చినటువంటి అభిప్రాయాలను క్రోడీకరించి ముద్రించిన పంచాంగాలను అనుసరించే నిన్న జరిగిన సమావేశంలో పండుగల నిర్ణయాల పత్రాలను దేవాదా య శాఖ మంత్రి కొండా సురేఖకి ఈరోజు దృక్ సిద్ధాంత పంచాం గ కర్తల సమాఖ్య రాష్ట్ర అధ్య క్షులు అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి పురోహితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాంద్ర నాగేంద్ర శర్మ రూపదీప నైవేద్య రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్య క్షులు పెరంబదూర్ శ్రీకాంత్ స్వామి తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, వారిని కలిసి నివేదిక అందజేయడం జరిగినది..మంత్రి కొండ సురేఖ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాల సాంస్కృతి పండుగలను తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తుందని పండితులు ఇచ్చిన నివేదికను దేవాదాయ శాఖ మున్సిపల్ శాఖ పంచాయతీరాజ్ శాఖ పౌర సంబంధాల శాఖ అధికారులతో మంత్రులతో చర్చించి మన సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ప్రయత్నిస్తామని గ్రామస్థాయి పురోహితులకు అన్ని కులాల అర్చకులకు ప్రభుత్వం ద్వారా ముందస్తుగా పండుగల విశేషాలను అందిస్తామని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. సిద్ధాంతకర్తలను ఆమె అభినం దించారు. 9/8/2026 ఆదివారం రోజున హనుమకొండ బ్రాహ్మణ వాడ బ్రాహ్మణ భవన్లో ప్రముఖ జ్యోతిష్య పండితులు వెగ్గళం సంతోష్ శాస్త్రి ఆధ్వర్యంలో నవరత్నాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తూ ఇందులో పురోహితులు అర్చకులు ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ఉల్లిగడ్డ వ్యాపారి అంకతి ప్రవీణ్ మృతి.. ప్రవీణ్ అంతిమయాత్రలో వేలాదిమంది..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట



వరంగల్ రైల్వే గేట్ దగ్గర ప్రముఖ ఉల్లిగడ్డ వ్యాపారి బాలాజీ ట్రేడర్స్ అధినేత అంకతి రాజేందర్ కుమారుడు అంకతి ప్రవీణ్ కుమార్ గుండెపోటుతో మరణించారు, తండ్రి అదుగుజాడలో ప్రవీణ్ కుమార్ గత 20 సంవత్సరాల నుండి ఉల్లిగడ్డ వ్యాపారం చేస్తున్నారు ప్రవీణ్ కు భార్య, మరియు కుమారుడు కూతురు సంతానం కలదు, వరంగల్ నగర సమీపంలోని ఏకశిలా నగర్లోని వారి నివాసం నందు మృతదేహాన్ని వివిధ సంఘాలు మరియు దామరచెరువు స్విమర్స్ అసోసియేషన్ సభ్యులు ఉల్లిగడ్డ వ్యాపారుల సంఘం సభ్యులు రైల్వే గేట్ అమాలి సంఘ సభ్యులు వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మృతదేహాని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు వరంగల్ నగరంలో గల ఉల్లిగడ్డల వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ఈరోజు12 గంటల నుండి దుకాణాలు మూసివేశారు వ్యాపారస్తు తెలిపారు అందరూ కలిసి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు వారి తండ్రి అంకతి రాజేందర్ గారిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అంకతి ప్రవీణ్ కుమార్ అంతిమ యాత్రలో పాపాయిపేట గ్రామానికి చెందిన 20 మంది డప్పు కళాకారులచే అంతిమయాత్ర ఘనంగా కరీమాబాద్ ఫ్లైఓవర్ దగ్గరలో గల స్మశాన వాటిక వరకు ఘనంగా కొనసాగినది, ఈ అంతిమయాత్రలో ప్రవీణ్ చిత్రపటానికి సభ్యులు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిమర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేర్ల అనిల్ కుమార్ పస్తశీ బిక్షపతి కేదాశి రాజేష్ జక్కుల రాందేవ్.కోరే రవి అడ్డగట్ల జ్ఞానేశ్వర్ మునుకుంట్ల చిన్న రాములు నాగపురి సురేందర్ పెరుమాండ్ల రమేష్ సులగం అశోక్ తాడెం కుమార్, కత్తెరపల్లి వేణు మురికి రవి తదితరులు ప్రవీణ్ అంతిమయాత్రలో వేలాదిమంది పాల్గొన్నారు..

# మండల్ సిఫారసులను పూర్తిగా అమలు చేయాలి


## ఘనంగా మండల్ దివస్ సంబరాలు



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి దేశంలో మెజార్టీ వర్గమైన బీసీల అభ్యున్నతి కోసం పాలకులు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని వివిధ బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంచిర్యాల పూలే భవన్లో శుక్రవారం రోజున మండల్ దివస్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల్ కమిషన్ నుఅమలుపరిచిన వీపి సింగ్ చిత్రపటానికి అంజలి ఘటించారు. 1990లో ఆగస్టు 7న నాటి ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ మండల్ కమిషన్ సిఫారసులను,అమలుపరిచి జాతీయస్థాయిలో బీసీ రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టారని వారు పేర్కొన్నారు. మండల్ కమీషన్ మొత్తం 33 సిఫారసులు చేస్తే నేటికీ కేవలం రెండు సిఫారసులే అమలవుతున్నాయని వారు తెలిపారు. మండల్ సిఫార్సులని పూర్తిగా అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. కులగణన విషయంలోనూ మోడీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పుతున్నదని, శాస్త్రీయ పద్ధతిలో చేపట్టడం లేదని వారు ఆరోపించారు. ప్రతి కులానికి ఒక నెంబర్ కేటాయించడం ద్వారానే సరైన పద్ధతిలో గణాంకాల సేకరణ జరుగుతుందని వారు తెలిపారు. కుల గణన సత్వరం పూర్తి చేసి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కోటాను పెంచాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఇంకా కేంద్రం దగ్గర పెండింగులో ఉన్నదన్నారు. మోడి ప్రభుత్వం ఆ బిల్లుకు ఆమోదముద్ర వేసి రాజ్యాంగ రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మెజార్టీ వర్గాల సమ న్యాయ హక్కులను పునరుద్ధరణ చేయడానికి పాలకవర్గాలు ముందుకు రావాలని వారు కోరారు. మండల్, వీపి సింగు స్ఫూర్తితో తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని సమరశీలంగా కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, సామాజిక ఉద్యమకారులు మోతె రామదాసు, కైలాసం, రవూఫ్, పాటి రాజు, బుస్స యాదగిరి, లతీఫ్, అన్నం రమేష్, వేముల అశోక్, తాడూరి పోచన్న తదితరులు,పాల్గొన్నారు.

# వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు మర్యాదపూర్వ కంగా కలిసిన హసన్ టాక్లి గ్రామస్తులు..



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలంలోని హసన్ టాక్లీ గ్రామంలో సాహిత్య సామ్రాట్, లోక్ షాహిర్ అన్నాభావు సాఠె నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 30 వ తేదీన చేపడుతున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామజిక ఉద్యమ నాయకులు, ఎంఆర్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు హాసన్ టాక్లీ గ్రామ సర్పంచ్ నక్కేవార్ దత్తు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని తన నివాసంలో ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంథని సామ్యేల్ మాదిగ నేతృత్వంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా ఆహ్వానించినట్లు సర్పంచ్ దత్తు తెలియజేశారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం అంటే వారిని స్మరించుకున్నట్లేనని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు నక్కేవార్ లాలు, బక్కావార్ సాయిలు, నక్కేవార్ మారుతి, సాయినాథ్, బోయి సతీష్, అంకుష్ తదితరులు ఉన్నారు.

# చింతల శ్రీను తనయుడు రాజు జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు..





ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సమాజ సేవే చిరస్మరణీయమైన నివాళి అని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీకి చెందిన కీర్తిశేషులు రాజు జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 8వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు మాట్లాడుతూ కీర్తిశేషులు రాజు సేవా భావాన్ని స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం, వృద్ధులను ఆదరించడం వంటి కార్యక్రమాలు సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, కీర్తిశేషులు రాజు ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఏడాది ఆయన జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుక రాజేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రముఖులు, అభిమానులు పాల్గొని కీర్తిశేషులు రాజుకు ఘనంగానివాళులర్పించారు.

# బోడగుట్టను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతాం : పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్



వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని కాజీపేట 47వ డివిజన్ బోడగుట్ట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంత మైన ప్రాంతంగా తీర్చిదిద్దేందు కు కట్టుబడి ఉన్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. పూర్తి గ్రామీణ వాతావరణం కలిగిన బోడగుట్ట కు పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త ఒరవడి ప్రారంభమైందని ఎమ్మెల్యే అన్నారు. నియోజక వర్గ సమగ్ర అభివృద్ధిని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసర మైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రోజున 47వ డివిజన్ బోడగుట్టలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి బోడగుట్టను ఆదర్శవంతమైన ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్య లపై వెంటనే స్పందిం చిన ఆయన, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సాధ్య మైనంత వరకు పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కాలంలో చేపట్టే రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణా లతో చేపడితే ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని అధికా రులకు సూచించారు. ప్రతి రూపాయి ప్రజల అభివృ ద్ధికే ఖర్చు అవుతుందని, నియోజక వర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు నిరంతరా యంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో వరంగల్ పశ్చిమ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా మని ఆయన పేర్కొన్నారు.

# ఆగస్టు 7 ఓబీసీల తలరాత మార్చిన రోజు

## 11వ జాతీయ ఓబిసి మహాసభలో

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)



బెంగళూరులో జరిగిన 11 వ జాతీయ ఓబీసీ మహాసభ లో కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 7 ఓబీసీల తలరాత మార్చిన రోజు అని అన్నారు. మండల్ కమిషన్ కృషితోనే ఓబీసీలకు రిజర్వేషన్లు వచ్చాయని గుర్తు చేశారు అందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీ రోజున జాతీయ ఓబీసీ మహాసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంటు సమావేశాల్లో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి 50 శాతం నిధులను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళ బిల్లులో ప్రత్యేక బీసీ మహిళా కోట ఏర్పాటు చేయాలని అన్నారు. దేశంలో జరుగుతున్న జనగణలో ఓబిసి కులగణన చేపట్టాలని వారి డిమాండ్ చేశారు . ఆగస్టు 7 మండల్ డే ను జాతీయ బీసీల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు..

# మెట్‌పల్లి ఖాదీ కార్మికులకు ఘన సన్మానం..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్




జగిత్యాలజిల్లా మెట్‌పల్లి ఆగస్టు 7 జాతీయ చేనేత కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని ఖాదీ ప్రతిష్ఠాన్‌లో సేవలందిస్తున్న కార్మికులు మచ్చ అశోక్ రాజేందర్‌లను ఘనంగా సన్మానించారు..

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల శంకర్, శాలువాలు కప్పి వారిని సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేనేత కార్మికులు దేశ సంప్రదాయ వస్త్ర సంస్కృతిని కాపాడుతూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో బొమ్మెల శివహాహాచిన్నయ్య రమేష్‌హాహాఖాదీ ప్రతిష్ఠాన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె జబ్బు పిల్లల ప్రాణ ప్రదాత ఆరోగ్యశ్రీ స్ఫూర్తి ప్రదాత మంద కృష్ణ మాదిగ.. ఆరోగ్య శ్రీ పథకం సాధించిన దినోత్సవం..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ మాసాయి యాదగిరి మాదిగ మాట్లాడుతూ నిరుపేద గుండెజబ్బుల చిన్నారులకు ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు 7, 2004న వేలాది మంది గుండెజబ్బు చిన్నారులతో ఊరేగింపు ర్యాలీ చేసి ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన ధర్నా పోరాటం ఫలితంగా ఆరోగ్యశ్రీ పథకం వచ్చింది ప్రపంచంలోనే గొప్ప పథకంగా ప్రశంసలు పొందిన ఈ ఆరోగ్య శ్రీ పథకం తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి ఇంటికి చేరింది అంటే అది మనం చేసిన పోరాట ఫలితమే ఈ విషయాన్ని మనం కాదు స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారే స్వయంగా అసెంబ్లీలో మందకృష్ణ మాదిగ పోరాటం చేయడం వల్లనే ఆరోగ్య శ్రీ పథకం పెట్టడం జరిగిందని ప్రకటించారు కాబట్టి ఇంత గొప్ప ఆదర్శవంతమైన పథకం పోరాటం ద్వారా సాధించిన రోజే ఆగస్టు 7 అని క్లుప్తంగా చెప్పారు..



# థ్రాంబెక్టమీతో.. స్ట్రోక్‌కు చెక్

పక్షవాతం (స్ట్రోక్) చికిత్సను 2014వ సంవత్సరం కొత్తపుంతలు తొక్కించింది. ఆ ఏడాది అధునాతనమైన చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అదే.. థ్రాంబెక్టమీ. జనరల్ అనెస్తీషియా అవసరం లేని సర్జరీ ఇది. కేవలం లోకల్ అనెస్తీషియాతో స్ట్రోక్ వచ్చిన 24 గంటల్లోగా థ్రాంబెక్టమీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. పక్షవాతంతో పోలిస్తే గుండెపోటు నుంచి బయటపడటం చాలా సులువు. గుండె ఎక్కడ ఉంటుందో గుండెపోటు లక్షణాలు కూడా అక్కడే ఉంటాయి. కానీ మెదడులో సమస్య వల్ల తలెత్తే పక్షవాతం లక్షణాలు ఏ కాళ్లూ చేతుల్లోనో కనిపిస్తాయి. అందుకే దీన్ని తొందరగా గుర్తించలేకపోతారు. అంతేకాదు.. గుండెపోటుకు ఒక్క ఈసీజీ చూసి చికిత్సకు సిద్ధం కావొచ్చు. పక్షవాతానికి మాత్రం సీటీ ఆంజియోగ్రామ్, సీటీ స్కాన్ లేదా ఎంఆర్ఐ ఆంజియోగ్రామ్, ఎంఆర్ఐ స్కాన్లు చేస్తారు. వీటిద్వారా వచ్చింది ఏ రకమైన పక్షవాతమో తెలియడం మాత్రమే కాకుండా, నాడీ కణజాలం ఎంతమేరకు ప్రభావితం అయ్యిందనే విషయం కూడా నిర్ధారణ అవుతుంది. ఇలా వైద్యులు సమస్యను పూర్తిగా గుర్తించి, తగిన చికిత్స చేస్తారు.

శరీరంలో కణాలన్నీ ఆరోగ్యంగా ఉండాలంటే కణ కణానికీ నిరంతరం రక్తం సరఫరా కావాలి. మెదడులోని కణాలు కూడా అంతే. ఏ కారణం చేతనైనా మెదడుకు తగినంత రక్తం అందకపోతే ఆయా కణాలు దెబ్బతిని చనిపోతాయి. ఇలా రక్తం అందకపోవడానికి ప్రధానంగా రెండు రకాల కారణాలున్నాయి. మొదటిది ఇస్కిమిక్ స్ట్రోక్. అంటే%ౌ% మెదడుకు మొత్తం నాలుగు రక్తనాళాలు వెళ్తాయి. ఇందులో రెండు రక్తనాళాలు మెదడు ఎడమవైపుకి, రెండు కుడివైపుకి వెళ్తాయి. వీటిలో ఎక్కడైనా రక్తం గడ్డకడితే అది రక్త ప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. దాంతో మెదడుకు రక్తసరఫరా సరిగా జరగక పక్షవాతం వస్తుంది. దాదాపు 80 శాతం స్ట్రోక్ కేసులకు ఇదే కారణం. ఇక రెండో రకం హెమరేజిక్ స్ట్రోక్. ఈ రకం దానిలో రక్తనాళాల్లో ఏదైనా చిట్లిపోయి, రక్తం బయటికి రావడంతో మెదడులో కణాలు దెబ్బతింటాయి. ఇలాంటప్పుడు వచ్చే పక్షవాతం ఇది. దాదాపు 20 శాతం పక్షవాతం కేసులకు కారణం హెమరేజిక్ స్ట్రోక్.

ఎందుకు వస్తుంది?: పక్షవాతం రావడానికి ప్రధాన కారణం అధిక రక్తపోటు. మధుమేహం కూడా కారణమవుతుంది. బీపీ, మధుమేహం ఇంతకుముందైతే అరవయ్యేండ్ల వయసులో కనిపించేవి. కానీ ఇప్పుడు ముప్పైల్లోనే దాపురిస్తున్నాయి. అందుకే ఈ వయసు వాళ్లలో కూడా పక్షవాతం కనిపిస్తున్నది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకుండా జంక్‌ఫుడ్‌కు తినడం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్‌కు ఇప్పటి యువత అలవాటు పడుతున్నది. ఇవన్నీ కూడా పక్షవాతానికి కారణమయ్యేవే. మరో ముఖ్య కారణం అధిక ఒత్తిడి. కార్పొరేట్ ఉద్యోగాలు పెరిగిన తర్వాత చిన్న వయసులోనే అధిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దాంతో నలభై ఏండ్లు దాటకుండానే పక్షవాతానికి గురవుతున్నారు. ఇలాంటి జీవనశైలి కారణాలతోపాటు జన్యుపరమైన అంశాలు కూడా పక్షవాతం రావడానికి దోహదపడతాయి.

పక్షవాతానికి మరో కారణం డైసెక్షన్. దీనిలో రక్తనాళంలోని రెండు పొరలు విచ్చుకుంటాయి. సాధారణంగా రక్తనాళంలో 3 పొరలు ఉంటాయి. వీటిలో మొదటి రెండు పొరలు తెరుచుకుని అందులోకి రక్తం వెళ్తుంది. దానివల్ల పక్షవాతం వస్తుంది. ఎక్కువగా మసాజ్ చేయించుకోవడం, లాంగ్ డ్రైవ్ చేయడం, డ్రైవ్ చేస్తూ మెడ వెనక్కి తిప్పడం వల్ల రక్తనాళాలు మెలితిరిగిపోయి ఇలాంటి సమస్య రావొచ్చు. చిన్నారుల్లో గుండెజబ్బుల వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువ. ఆ తర్వాత సికిల్‌సెల్ ఎనీమియా, మోయా-మోయా అనే వ్యాధి (దీనిలో రక్తనాళాలు సన్నగా అవుతాయి) లాంటివి చిన్నపిల్లల్లో పక్షవాతానికి కారణమవుతాయి.

ఏం జరుగుతుంది?: మెదడులో నాడీ కణజాలానికి రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడినప్పుడు ఆ కణాలకు పోషకాలు, ఆక్సిజన్ అందక అక్కడి కణాలు నశిస్తాయి. ఇలాంటప్పుడు ఏ నాడీ కణజాలం మన శరీరంలో ఏ పనిని నిర్వర్తిస్తుందో%ౌ% ఆ కణజాలం దెబ్బతినడం వల్ల ఆయా పనులు చేయలేకపోతాం. ఉదాహరణకు కాలు, చెయ్యి కదలికలను నియంత్రించే నాడీ కణజాలానికి రక్తం అందక అది చచ్చుబడిపోతే ఇక కాలు, చెయ్యి కదిలించలేం. మాటకు సంబంధించిన నాడీ కణజాలం దెబ్బతింటే మాట పడిపోవడం, సరిగ్గా మాట్లాడలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి.

సమయం.. అత్యంత కీలకం!: నాడీకణాలు ఒకసారి చచ్చిపోతే ఇక కొత్త నాడీకణాలు ఏర్పడవు. కాబట్టి అవి నశించిపోకుండా చూసుకోవాలి. పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోయిన చోట ఉన్న కొన్ని కణాలు వెంటనే దెబ్బతింటాయి. నిమిష నిమిషానికీ ఇలా దెబ్బతినే కణాల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఒక నిమిషానికి ఏడు వందల కోట్ల (7 బిలియన్ల) న్యూరాన్లు చనిపోతాయి. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు ప్రతీ నిమిషం కీలకమైనదే. బ్లాక్ దగ్గర ఉన్న కణాల చుట్టూ కొంతమేర ఉండే కణజాలాన్ని పెనెంబ్రా అంటారు. దీన్ని రిస్క్‌లో ఉన్న కణజాలంగా పరిగణిస్తారు. ఈ కణజాలం ఎంత ఎక్కువ భాగం డ్యామేజి అయితే అంత ఎక్కువ నష్టం ఉంటుంది. సమయం మించిపోతున్న కొద్దీ ఫలితం వేరుగా ఉంటుంది. రిస్క్ కణజాలం మొత్తం డ్యామేజీ అయ్యిందంటే ఇక ఏ చికిత్సా అందించలేం. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు రోగిని ఎంత తొందరగా హాస్పిటల్‌లో చేరిస్తే అంత మంచిది.

మొబైల్ స్ట్రోక్ యూనిట్స్: చాలా దేశాల్లో పక్షవాతానికి త్వరగా చికిత్స అందించడానికి ప్రత్యేకమైన అంబులెన్స్ యూనిట్లు ఉంటాయి. వీటిని మొబైల్ స్ట్రోక్ యూనిట్స్ అంటారు. ఈ అంబులెన్స్‌లోనే సీటీ స్కాన్, డాక్టర్, నర్సు అందరూ ఉంటారు. రోగి దగ్గరికి వెళ్లగానే అదే అంబులెన్సులో సీటీ స్కాన్ చేసి, అక్కడే ఇంజెక్షన్ ఇస్తారు. ఇలాంటి యూనిట్లను హైదరాబాద్‌లో కూడా ప్రారంభించే ఆలోచన ఉంది. అయితే మన దగ్గరి మొబైల్ స్ట్రోక్ యూనిట్లో సీటీ స్కాన్‌ను ఉంచలేం. అందువల్ల రోగిని సీటీ స్కాన్ చేయించుకోమని, ఆ రిపోర్ట్స్ వాట్సాప్‌లో పంపించమని వైద్యులు సూచిస్తారు. ఈలోపు అంబులెన్స్ పేషెంట్ దగ్గరికి చేరుకుంటుంది. అక్కడే వెంటనే ఇంజెక్షన్ చేసి రోగిని హాస్పిటల్‌కు తరలిస్తారు. పైగా రోగి హాస్పిటల్ దాకా వచ్చే సమయం మిగిలిపోతుంది కూడా!

ఎలా గుర్తించాలి?: మాటలో తేడా రావడం, నత్తి, సరిగ్గా మాట్లాడలేకపోవడం, విన్నది అర్థం చేసుకోలేకపోవడం, మూతి పక్కకు వెళ్లిపోవడం (ఫేషియల్ పెరాలిసిస్), ఒకవైపు చెయ్యి, కాలు బలహీనం కావడం, ఒక కాలు లేదా ఒక చెయ్యి బలహీనం కావడం, నడిస్తే అడుగులు తడబడటం, మనుషులు ఒక్కరే ఇద్దరుగా కనిపించడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సీటీ స్కాన్ చేయించాలి. పక్షవాతం నిర్ధారణ జరిగితే చికిత్స మొదలుపెట్టాలి.

చికిత్సతో బాగవుతుందా?: పక్షవాతానికి ఒకప్పుడు చికిత్స లేదు. కానీ గత 15 20 ఏండ్లుగా మంచి చికిత్స అందుబాటులో ఉన్నది. లక్షణాలు కనిపించిన మొదటి నాలుగున్నర గంటలలోగా హాస్పిటల్‌లో చేరాలి. వెంటనే తగిన చికిత్స తీసుకుంటే శరీరంలో ఎలాంటి అవకరాలు ఏర్పడకుండా ఉంటాయి. రోగిని హాస్పిటల్‌లో చేర్చగానే వైద్యులు సీటీ స్కాన్ చేస్తారు. ఇందులో రక్తనాళం చిట్లి రక్తస్రావం కావడం వల్ల పక్షవాతం వచ్చిందా, లేదా బ్లాక్ వల్ల వచ్చిందా అనేది తెలుస్తుంది. రక్తస్రావం వల్ల కాకుండా బ్లాక్ వల్ల వచ్చిన ఇస్కిమిక్ స్ట్రోక్ అయితే వెంటనే క్లాట్ కరగడానికి ఒక ఇంజెక్షన్ ఇస్తారు. ఇది టిష్యూ ప్లాస్మోజెన్ యాక్టివేటర్ (టిపిఎ)లేదా టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్. ఇలా ఇంజెక్షన్ ఇవ్వడాన్ని థ్రాంబోలైటిక్ థెరపీ అంటారు. ఈ ఇంజెక్షన్ వల్ల రక్త సరఫరాకు ఆటంకంగా ఉన్న గడ్డ కరిగిపోయి రక్తనాళం తెరుచుకుం టుంది. దాంతో రక్త సరఫరా సాఫీగా జరుగుతుంది. ఫలితంగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నాడీ కణాలకు ఆక్సిజన్ అంది, అవి మెరుగుపడతాయి. ఇంజెక్షన్ ఇచ్చినప్పటికీ రక్తనాళంలో గడ్డ కరగకుండా రక్తనాళం తెరుచుకోకపోతే, మెకానికల్ థ్రాంబెక్టమీ చేస్తారు. అంటే ఎండోవాస్కులర్ థెరపీ ద్వారా కేథటర్ పంపి, క్లాట్ తీసేస్తారు. ఇది 6 గంటలలోపు చేయాలి. కొందరిలో 24 గంటల లోపు కూడా చేయవచ్చు.

ఫిజియోథెరపీ అవసరమే: పక్షవాతం నుంచి కోలుకోవడానికి ఫిజియోథెరపీ అత్యంత ముఖ్యమైన చికిత్స. ఫిజియోథెరపీలో స్ట్రెంథెనింగ్ వ్యాయామాలు చేయిస్తారు. కండరాల్లో స్టిఫ్‌నెస్ పోవడానికి ఇంజెక్షన్లు ఇస్తారు. వాకింగ్ చేయిస్తారు. ఇలాంటి వాటివల్ల పక్షవాతానికి గురైన అవయవాలు తిరిగి శక్తి పుంజుకుంటాయి. వాటి పనితీరు మెరుగుపడుతుంది. థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్లు జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంటే చికిత్స అక్కడికక్కడే వెంటనే ఇవ్వొచ్చు. అలా హైదరాబాద్ వరకూ వచ్చే టైం మిగులుతుంది. రోగి కోలుకునే అవకాశాలు పెరుగుతాయి.

సర్జరీ ఏంటి?: సాధారణంగా పక్షవాతం (స్ట్రోక్) వస్తే ప్రతి పదిమందిలో నలుగురికి ఇంజెక్షన్ అవసరమైతే, ఇద్దరికి సర్జరీ అవసరం అవుతుంది. అయితే, సర్జరీ అనగానే ఇదేదో పెద్ద కోతపెట్టి చేసే ఆపరేషన్ అని భయపడనక్కర్లేదు. కాలి రక్తనాళం ద్వారా కేథటర్ గుండా స్టెంట్ రిట్రీవర్ అనే పరికరాన్ని క్లాట్ దగ్గరికి పంపించి, దాన్ని తొలగిస్తారు. దీన్ని థ్రాంబెక్టమీ అంటారు. రోగి తొడ భాగంలో చిన్న కోత పెట్టి ఆప్టిక్ ఫైబర్ కేబుల్‌ను రక్తనాళం గుండా మెదడులో మూసుకుపోయిన రక్తనాళంలోకి పంపిస్తారు. తర్వాత సున్నితమైన గొడుగు లాంటి స్టెంట్ రిట్రీవర్‌ను కేథటర్ గుండా పంపిస్తారు. మెదడు రక్తనాళంలో పూడిక ఉన్న చోట స్టెంట్ రిట్రీవర్ గొడుగు లాగా తెరుచుకుని అక్కడ అడ్డంగా ఉన్న గడ్డను తనలోకి లాగేసుకుంటుంది. అప్పుడు దాన్ని బయటికి లాగేస్తారు. రక్తనాళంలో ఏర్పడ్డ గడ్డ తొలగిపోవడంతో రక్త ప్రసరణ సాఫీగా కొనసాగుతుంది.

సర్జరీ.. ఎప్పుడు?: రక్తనాళంలో చిన్న చిన్న గడ్డలు లేదా క్లాట్స్ ఏర్పడినప్పుడు చేతికి ఇంజెక్షన్ ఇస్తే అవి కరిగిపోతాయి. కానీ రక్తనాళంలో ఏర్పడే పెద్ద పెద్ద క్లాట్స్‌ను కరిగించాలంటే ఈ థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్‌తోపాటు సర్జరీ కూడా అవసరం అవుతుంది. పక్షవాతం వచ్చిన నాలుగున్నర గంటల తర్వాత హాస్పిటల్‌కు తీసుకువచ్చినా సర్జరీ తప్పనిసరి. ఇంజెక్షన్ ఇవ్వలేని పరిస్థితులు ఉన్నవాళ్లకు కూడా సర్జరీ అవసరం ఏర్పడుతుంది. అంటే థ్రాంబోలైటిక్ ఏజెంట్స్ లాంటి మందులు తీసుకున్నవాళ్లు, అంతకు ముందు నెలలోపు సర్జరీ అయినవాళ్లు, ఇటీవలే స్ట్రోక్ వచ్చినవాళ్లకు థ్రాంబోలైటిక్ థెరపీ చేయలేం. ఇలాంటివాళ్లకు థ్రాంబెక్టమీ సర్జరీ చేస్తారు. సాధారణంగా స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటల్లోగా థ్రాంబోలైటిక్ థెరపీ తీసుకోవాలి. ఏ కారణం చేతనైనా హాస్పిటల్‌కు రావడం ఆలస్యం అయినవాళ్లకు ఈ థ్రాంబెక్టమీ మరో దారి చూపిస్తుంది. ఈ సర్జరీని పక్షవాతం వచ్చిన 24 గంటల్లోగా చేయవచ్చు. ఒకసారి చేసిన తర్వాత కూడా ఈ సర్జరీని ఎన్నిసార్లయినా చేయొచ్చు. సర్జరీ తర్వాత పక్షవాత రోగుల్లో 5 నుంచి 20 శాతం మందిలో మెదడులో వాపు రావొచ్చు. వారికి ఓపెన్ సర్జరీ అవసరం పడొచ్చు.

పక్షవాతంతో ఇక భయం లేదు!: ఎంత చెట్టుకు అంత గాలి.. ఇది ఒకప్పటి సామెత. ఎన్ని చెడ్డ అలవాట్లుంటే అన్ని రోగాలు.. ఇది ఇప్పటి మాట. మారిన ఆహార పద్ధతులు, చిన్న వయసులోనే దుర్వ్యసనాల బారినపడటం.. వెరసి ఎప్పుడో 60 ఏండ్లు దాటాక వచ్చే జబ్బులు ఇప్పుడు పాతికేండ్లకే వచ్చిపడుతున్నాయి. అలాంటి వ్యాధుల సరసన పోటీ పడుతున్న జబ్బుల్లో పక్షవాతం ఒకటి. చిన్నవయసులోనే పక్షవాతం బారినపడుతున్న వాళ్ల సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు, అంగవికలత్వానికి పక్షవాతం రెండో కారణంగా మారింది. అలాగని పక్షవాతం బారినపడ్డామని కుంగిపోనవసరం లేదు. త్వరగా హాస్పిటల్‌లో చేరితే పక్షవాతం వచ్చినా కూడా ఎప్పట్లా జీవించే వీలుంది. పక్షవాతం లక్షణాలు, చికిత్సల గురించి అవగాహన పెంచుకుని సకాలంలో గుర్తించి, చికిత్స తీసుకోవాలి.

# వేసవి సీజన్‌లో పుచ్చకాయలను విడిచిపెట్టకుండా తినాల్సిందే..




వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను తింటుంటారు. వేసవి తాపం నుంచి తట్టుకోవాలంటే కచ్చితంగా చలువ చేసే ఆహారాలను తినాలి. వేసవి వచ్చిందంటే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది పుచ్చకాయలు. ఈ సీజన్ లో మనకు ఈ పండ్లు ఎక్కడ చూసినా కనిపిస్తూనే ఉంటాయి. పుచ్చకాయలను చాలా మంది నేరుగా అలాగే తింటారు. కొందరు జ్యూస్, సలాడ్స్ వంటివి తయారు చేసి తీసుకుం టారు. పుచ్చకాయలను మనం ఎలా తిన్నా సరే మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. వేసవి సీజన్‌లో కచ్చితంగా రోజూ పుచ్చకాయలను తినాలి. ఇవి మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. పుచ్చకాయలను తినడం వల్ల అనేక పోషకాలు కూడా లభిస్తాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో తిన్నా చాలు ఎంతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు..: 00 గ్రాముల పుచ్చకాయలను తింటే కేవలం 16 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు 2 గ్రాములు, కార్బొహైడ్రేట్లు 3.3 గ్రాములు, కొవ్వులు 0.2 గ్రాములు, పీచు 0.6 గ్రాములు, సోడియం 27.3 మిల్లీగ్రాములు, పొటాషియం 160 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ సైతం సమృద్ధిగా లభిస్తాయి. పుచ్చకాయలను తింటే చాలా స్వల్ప మోతాదులో క్యాలరీలు లభిస్తాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి చక్కని ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఆకలి కూడా వేయదు. దీని వల్ల బరువు తగ్గుతారు. అధిక బరువు ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

గుండె, కిడ్నీల ఆరోగ్యానికి..: పుచ్చకాయల్లో అధికంగా ఉండే పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్తం సాఫీగా ప్రసరణ అయ్యేలా చూస్తుంది. దీంతో బీపీ నియంత్రణ లోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు పుచ్చకాయలను రోజూ తింటే ఎంతో మేలు పొందవచ్చు. అలాగే మూత్రాశయ సమస్యలు, మూత్రా శయ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారు ఈ కాయలను రోజూ తిం టున్నా లేదా వీటిజ్యూస్‌ను తాగుతున్నాఆయా సమస్యలనుంచి బయట పడవచ్చు. కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లోని వ్యర్థాలు బయటకు పోతాయి. స్టోన్స్ కరిగిపోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చకాయల్లో ఉండే యాటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తా యి. దీంతోకణాలకు నష్టం జరగకుండా నివారించవచ్చు. దీని వల్ల క్యాన్సర్, హార్ట్ ఎటాక్‌వంటి ప్రాణాంతకవ్యాధులురాకుండా అడ్డుకోవచ్చు.

వేసవి తాపం నుంచి ఉపశమనం..: వేసవిలో మన శరీరం సహజంగానే వేడిగా అవుతుంది. శరీరంలో వేడి పెరిగిపోతుంది. డీహైడ్రేషన్ బారిన పడతారు. శరీరంలోని ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. కనుక ఈ సీజన్‌లో తప్పకుండా పుచ్చకాయను రోజూ తినాలి. ఇది శరీరంలోని వేడిని బయటకు పంపుతుంది. శరీరం చల్లగా ఉండేట్లు చూస్తుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ తగలకుండా సురక్షితంగా ఉండవచ్చు. వేసవిలో బయట తిరిగే వారి చర్మం కమిలిపోయినట్లు ఎర్రగా లేదా నల్లగా మారుతుంది. అలాంటి వారు రోజూ పుచ్చకాయలను తినాలి. దీంతో చర్మం సంరక్షించబడుతుంది. చర్మం రంగు మారకుండా ఉంటుంది. ఇలా పుచ్చకాయలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కాబట్టి వేసవి సీజన్‌లో మరిచిపోకుండా ఈ పండ్లను తినండి.

# తరచూ రక్త విరేచనాలు అవుతున్నాయి



మా బాబుకు పద్నాలుగు ఏండ్లు. ఆరు నెలల నుంచి తరచుగా విరేచనాలు అవుతున్నాయి. విరేచనం కొద్దికొద్దిగా అయ్యింది. కొన్నిసార్లు రక్తం కూడా పడింది. డాక్టర్ దగ్గరకు వెళ్తే మందులు ఇచ్చారు. వాటిని వాడినప్పుడు తగ్గడం.. కొన్నాళ్లకు మళ్లీ విరేచనాలు అవ్వడం సాధారణమై పోయింది. ఈ ఆరు నెలల్లో బరువు తగ్గాడు. ఎప్పుడూ నీరసంగా ఉంటున్నాడు. పరిష్కారం ఏంటి?

పిల్లలకు అప్పుడప్పుడూ విరేచనాలు కావడం సాధారణమే. వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల అలా జరుగుతుంది. అప్పుడప్పుడూ నీళ్ల విరేచనాలు కూడా అవుతాయి. కొన్నిసార్లు వాంతులతో మొదలవుతాయి. కొన్నిరోజులకు తగ్గుతాయి. తగ్గకపోతే లక్షణాన్ని బటి వైద్యం చేయించాల్సి ఉంటుంది. ఓఆర్ఎస్ నీళ్లు తాగడం, ప్రో బ్యాక్టీరియా పదార్థాలు తినడం వల్ల సాధారణ విరేచనాలు తగ్గుతాయి. కానీ ఆరు నెలల నుంచి పదే పదే విరేచనాలు అవ్వడం, రక్తం పడటం, బరువు తగ్గడం, నీరసంగా ఉండటం మంచి లక్షణాలు కావు. దీనికి ఏదైనా బలమైన కారణం ఉందేమో తెలుసుకోవాలి. ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అనే పేగు సంబంధమైన సమస్యలు ఉంటే ఇలాగే అవుతుంది. దానిని క్రాన్స్ డిసీజ్ అంటారు. ఇది పిల్లలకే కాదు పెద్దలకూ వస్తుంది. పేగుల్లో రియాక్షన్ వల్ల ఇన్‌ఫ్లమేషన్ కలుగుతుంది. ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తం పోవడం వల్ల రక్తహీనత బారినపడతారు. అందువల్ల నీరసంగా ఉంటారు. మీ ఇంట్లో ఇలాంటి లక్షణాలతో ఎవరైనా ఉన్నారా? అన్నది రాయలేదు. బహుశా లేకపోవచ్చేమో! పిల్లల వైద్యులను.. అలాగే గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని సంప్రదించి తీవ్రమైన, దీర్ఘకాల వ్యాధి కాదని నిర్ధారించుకోవాలి. ఒకవేళ ఇది ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అయితే దానికి చికిత్స ఉంది. ప్రత్యేకమైన మందులు వాడుతూ, కొన్ని ఆహార నియమాలు పాటిస్తే తగ్గుతుంది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పీడియాట్రీషియన్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని కలవండి.

# పిల్లల తెలివికి కాలుష్యం కాటు



పిల్లలు తమ బాల్యం తొలి సంవత్సరాల్లో ఎక్కువ మోతాదులో కాలుష్యానికి గురవుతే మెదడులో ఆలోచన, శరీర నియంత్రణకు సంబంధించిన భాగాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందట. ఎన్విరాన్‌మెంట్ ఇంటర్నేషనల్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ పరిశోధన ఈ విషయం వెల్లడించింది. వాయు కాలుష్యం పిల్లల మెదడు అభివృద్ధికి ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించింది. స్పెయిన్ దేశానికి చెందిన బార్సెలోనా ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఆధ్వర్యంలో ఈ పరిశోధన జరిగింది. పరిశోధన కోసం 3,626 మంది పిల్లల నుంచి సమాచారం సేకరించారు. వీళ్లంతా పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5, పార్టిక్యులేట్ మ్యాటర్ 10, నైట్రోజన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల కాలుష్యం బారినపడిన ప్రాంతాల్లో నివసించేవాళ్లే. పుట్టినప్పటి నుంచి మూడేండ్ల వరకు వాయు కాలుష్యం బారినపడితే శరీర కదలికలు, వినికిడికి సంబంధించిన మెదడు భాగాల్లో నాడుల మధ్య అనుసంధానం తక్కువగా ఉంటుందని ఈ పరిశోధన ఫలితాలు వెల్లడించాయి. అయితే, ఈ ఫలితాలను కచ్చితంగా నిర్ధారించడానికి మరింత అధ్యయనం అవసరమని పరిశోధకులు తెలిపారు.

# మెట్టుగుట్ట ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి..

## ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ..ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగానే కాకుండా అన్నివిధాల కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.శుక్రవారం మెట్టుగుట్ట ఆలయ చైర్మెన్ రఘుచందర్ ఆలయ ఈఓ, అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 9,10వ తేదీలలో నిర్వ హించే శ్రీ సీతారామ చంద్ర స్వామి పవిత్రోత్సవములకు ఆహ్వానించారు.ఎమ్మెల్యే కృషితో పది సంవత్సరాలుగా ఆలయంలో అర్చక సేవలు అందిస్తున్న పరశురాం విష్ణువర్ధన్ చార్యులు కి పర్మినెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు.అనేక సార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖకి ఆలయ అభివృద్ధికి కోసం కలిసిన నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో 6కోట్ల 98 లక్షల అభివృద్ధి పనులు జరుగుతు న్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మెట్టుగుట్ట దేవస్థానం అభివృద్ధికి తనవం తు సంపూర్ణ సహకారం ఉంటు దని తెలిపారు.

ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీప దూప నైవేద్య పథకం కింద ఆలయాలకు ఆర్థిక చేయూతను అందిస్తుందన్నా రు.గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి దేవాలయం అభివృద్ధికి నోచుకోలేదని, సీఎం రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.విష్ణువర్ధన్ చార్యులు పురోహితుడు శాశ్వత ఉద్యోగం కోసం అనేక సార్లు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి కొండా సురేఖని కలిసిన సందర్భంగా వారికి పర్మినెంట్ ఉద్యోగం రావడం సంతోష మన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి,మంత్రి కొండా సురేఖకి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఈఓ సత్య నారాయణ, అర్చకులు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి టెంపుల్ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమం



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లామెట్‌పల్లిహాపట్టణంలో శుక్రవారంహా మహాలక్ష్మి బోనాల పండుగ సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు మరియు వణ మహోత్సవంలో భాగంగా మహాలక్ష్మి టెంపుల్ ఆవరణలోహావెల్మ కార్పొరేషన్ చైర్మన్హా నర్సింగరావుహామరియు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ కమిషనర్హాహాశ్రీనివాస్ గౌడ్హాహామొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్స్ కోఆప్షన్ సభ్యులు డిఎస్పిహాహారాములు సిఐ సురేష్ బాబు ఎస్సై కిరణ్ కుమార్ పాల్గొన్నారు..

# విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలి

## పద్మశాలి అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వేముల రామ్మూర్తి, అయిల రమేష్



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వేముల రామ్మూర్తి , ఆయిల రమేష్ లు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కీర్తిశేషులు పెగడ చందు జయంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు పెగడ శారద ఐలయ్య, పరశురాములు లు జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు సాయిరీ మహేందర్ , పదవ తరగతి విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెగడ చందు అకాల మృతి చెందడం తో వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం చందు పేరుమీద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు వారి కుటుంబ సభ్యులు చేపట్టడం అభినందనీయమని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకో వాలని, లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేయడం గర్వించదగ్గ విషయ మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్ర పై మంత్రి అడ్లూరి స్పందన హర్షనీయం..

## బిజెపి జగిత్యాల జిల్లా నాయకులు మామిడిపల్లి ప్రసాద్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ " కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి " పేరుతో ఉద్యమం చేస్తున్న దళిత సంఘాల ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మద్దతు తెలపడం హర్షణీయమని బిజెపి జగిత్యాల జిల్లా నాయకులు మామిడిపల్లి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ పరిణామం తెలంగాణ రాష్ట్ర దళితులంతా హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ మంత్రి లక్ష్మణ్ కుమార్ దళితులపై చిత్తశుద్ధితో ఈ డిమాండ్ కు మద్దతు తెలిపినట్లైతే, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిన అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలుపై కూడా మంత్రి అడ్లూరి స్పష్టత నివ్వాలని మామిడిపల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు అందజేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి, అధికారం చేపట్టాక ఆ పథకం ఊసే కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తడం లేదని, ఈ పథకం అమలు కోసం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా దళిత సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వాన్ని ఒప్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ప్రసాద్ ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి లక్ష్మణ్ కుమార్ దళితులపై కపట ప్రేమను మానుకొని " కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్ర సాధన సమితి "కి చిత్తశుద్ధితో మద్దతు తెలిపి ఉద్యమంలో పాల్గొనాలని, అలాగే రాష్ట్రంలో అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేసే విధంగా ముఖ్యమంత్రిని ఒప్పించి పథకం అమలుకు చర్యలు చేపట్టి దళిత సామాజిక వర్గంపై తన చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.

# మహాలక్ష్మీ అమ్మ వారికి బోనాలతో మొక్కులు చెల్లించిననాయీ బ్రాహ్మణ సంఘం..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లిహాపట్టణంలో శుక్రవారంహా మహాలక్ష్మి బోనాల పండుగ సందర్భంగా మెట్‌పల్లి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్వర్యంలో మహాలక్ష్మీ అమ్మ వారికి ఆషాఢం బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మోక్కులు చెల్లించి దర్శనం చేసుకున్న నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఇట్టి కార్యక్రమం లో అధ్యక్షులు పగడాల మహేష్. నడికుడ సాయన్నహాహాపసునూరి ఆనంద్ వెల్లుల్ల నవీన్ కథలాపురం నవీన్ మరియు కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డ్ శ్రీరాంనగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది , ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక 9వ కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ , అంగన్వాడీ స్కూల్ టీచర్ తుమ్మ విజయలక్ష్మి ,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డ్ స్వప్న కాలనీ,జవహర్ నగర్ అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లి పాల వారోత్సవాల సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది , ఈ కార్యక్రమంలో భాగంగా 12 వ కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణీ-రాకేష్ , అంగన్వాడీ స్కూల్ టీచర్స్ అమిరిశెట్టి మేఘమాల, నరహరి, స్వాతి , పిల్లల తల్లులు పాల్గొన్నారు....

# ఎరువుల విక్రయ దుకాణాలలో తనిఖీ..



గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, ఈ-పోస్ స్టాక్ వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, లైసెన్సులు మరియు ఎంఆర్పీ ప్రకారం ఎరువుల విక్రయాలను పరిశీలించారు. భౌతిక నిల్వలు మరియు ఈ-పోస్‌లో నమోదైన స్టాక్ వివరాలను సరిపోల్చి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులను మాత్రమే నిర్ణీత ధరలకు విక్రయించాలని, అలాగే ఎరువులను అధిక ధరలకు విక్రయించడం, కృత్రిమ కొరత సృష్టించడం లేదా ఇతర అవకతవకలకు పాల్పడితే ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినోద్, సొసైటీ కార్యదర్శి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సమర శంఖం పూరించిన : సిపిఐ



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ప్రజా సమస్యలపై సమరశంఖం పూరించిన సీపీఐ ప్రజా పోరుయాత్ర రెండో రోజు జెండా ఊపి ప్రారంభించిన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని,ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలకు సీపీఐ సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు. పేదలు, కార్మికులు, రైతులు, కూలీలు, నిరుద్యోగులు,ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ప్రజల గొంతుకగా సీపీఐ నిరంతరం పనిచేస్తుందని, గ్రామ గ్రామాన పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం జరిగే వరకు పోరాటం ఆగదని ఇప్పకాయల లింగయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, కామేర దుర్గరాజ్,శైలేంద్ర సత్యనారాయణ,మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ,కాదండి సాంబయ్య, ఎగుడ మొండి, పార్టీ ప్రజాసంఘాల నాయకులు, తాళ్ళపెల్లి వీరయ్య,రొడ్డ నరేష్,జెట్టి మల్లయ్య,రాయబారపు వెంకన్న, రసూల్, బండారి రాజేశం, ఉప్పులేటి తిరుపతి,దొంతుల రాజం, పలువురు,పాల్గొన్నారు.

# సిపిఐ ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు..

## జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిహాపట్టణంలోని బస్సు డిపో దగ్గర నుండి కొత్త బస్టాండ్ వరకు పాదయాత్ర చేస్తూ ప్రచార యాత్రలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తిరోగమన విధానాలతో దేశ సామాజిక రాజకీయ ఆర్థిక పరిస్థితులు నిత్యము దిగజారుతున్నాయని వారన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రజా సమస్యలపై పాదయాత్రలు నిర్వహిస్తున్నది సెప్టెంబర్ 1 బద్లావు జరూరి హై చలో ఢిల్లీ ర్యాలీ పాదయాత్రలకు సంబంధించి ఈ సందర్భంగా స్వాతంత్రం తరువాత భారతదేశ చరిత్రలోనే అత్యంత ప్రజా వ్యతిరేక కార్పొరేట్ సామ్రాజ్యవాద అనుకూల మతతత్వ నిరంకుశ అవినీతి బాహ్యామైన పరిపాలనను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము కొనసాగిస్తున్నదని వారన్నారు ఈ నేపథ్యంలో ధరల పెరుగుదలను అరికట్టడం ద్రవ్యోల్బణం నియంత్రణ కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కార్మిక హక్కుల పరిరక్షణ మహిళా రిజర్వేషన్ల చట్టం తక్షణమే అమలు సార్వత్రిక ప్రభుత్వ విద్య ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల బలోపేతం దళితులు ఆదివాసీలకు సామాజిక న్యాయము సాధన లక్ష్యంగా సిపిఐ ఆధ్వర్యంలోని జగిత్యాల జిల్లాలోని ప్రతి గ్రామము పట్టణము నగరాల్లో ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు ప్రచార పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు దేశవ్యాప్తంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి బద్లావు జరూరి హై నినాదంతో సెప్టెంబర్ ఒకటవ తేదీన న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు సభ్యులు సుతారి రాములు మెట్పల్లి పట్టణ సిపిఐ కార్యదర్శి ఎండి ఉస్మాన్ మహిళా సిపిఐ నాయకులు కొక్కుల శాంత ఎన్నం రాధా ఈన ఫిర్దోస్ అందే వంశీకృష్ణ, పోశెట్టి మల్లాపూర్ రాజన్న తిప్పర్తి రమేష్ తదితర సిపిఐ కార్యకర్తలు కార్మికులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

# 70 వ తిరునక్షత్ర మహోత్సవములు

## శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి యాపల్ ప్రాంతంలో శ్రీ కోదండ రామాలయం ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశం ఊరేగింపు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ ఊరేగింపు శ్రీ కోదండ రామాలయం నుండి ప్రారంభమై పురవీధుల గుండా శివాలయం వరకు సాగింది ఈ కార్యక్రమం ఆకుదారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిందని ఈ కార్యక్రమంలో పైడిమల్ల అరుణ్, కుప్పాల శ్రీనివాస్, హనుమాన్ భక్తులు, శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఊరేగింపులో భాగంగా ప్రతి ఇంటి నుండి భక్తులు తమ ఇళ్లలోని బియ్యాన్ని శ్రీరామ హృదయ కలశంలో సమర్పించి స్వామివారిపై తమ భక్తి, విశ్వాసాన్ని చాటుకున్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com